మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :91 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 28-08-2024 పేజీలు :4 వెల : 2రూ


## రేషన్ కార్డు లేని వారికి రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.

# ఆ రోజు నుంచే ప్రజాపాలన..



**నమస్తే హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. సెప్టెంబర్ 17 నుంచి పది రోజులు ప్రజాపాలన సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది.. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాల సేకరించనుంది.. పూర్తి హెల్త్ ప్రొఫైల్ తో రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి హెల్త్ కార్డులు మంజూరు చేసేందుకు, అలాగే రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందించేందుకు సమాయత్తం అవుతోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులును ఆదేశించారు.. సచివాలయంలో అధికారులతో పలు శాఖలపై చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఈ కీలక ఆదేశాలిచ్చారు.. అంతేకాకుండా సచివాలయంలో ఆరోగ్య, మున్సిపల్ శాఖలకు సంబంధించి స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) పై సమీక్షించారు.. ఆయా శాఖల్లో అత్యవసర, ప్రాధాన్యత కలిగిన పనులను గుర్తించి వాటిపై సమీక్ష, తక్షణ నిర్ణయాలు చేయడమే "స్పీడ్" ఉద్దేశం.. కాగా.. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం.. భూబదలాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.. 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఉస్మానియా ఆస్పత్రి నిర్మించాలన్నారు.. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.. గోషామహల్ పోలీస్ అకాడమీకి.. ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశారు.ఇదిలాఉంటే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లాంటివి అమలు చేస్తోంది.. మరికొన్నింటిని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక రచిస్తున్నారు..అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం.. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించింది. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1 కోటి 9 లక్షల 12 వందల 55 దరఖాస్తులు వచ్చాయి. జనవరి 12 నాటికే ఈ దరఖాస్తులకు సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశారు..ఈ క్రమంలోనే మరోసారి ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డులు, హెల్త్ కార్డు దరఖాస్తులను స్వీకరించాలని రేవంత్ ప్రభుత్వం సన్నాహాలను ప్రారంభించింది.. దీనిలో రేషన్ కార్డు, హెల్త్ కార్డు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు విడుదల చేయాల్సి ఉంది.. అయితే.. తెలంగాణలో 9 సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదు.. ఈ క్రమంలోనే.. చాలా మందికి పెళ్లిళ్లు అవ్వడం, కుటుంబాలు పెరగడం, పిల్లల సంఖ్య పెరగడం.. మార్పులు చేర్పులు, కొత్త రేషన్ కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు రిలీజ్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.


## తెలంగాణ గవర్నర్ ములుగు పర్యటనలో అపశ్రుతి.





**నమస్తే హైదరాబాద్ :** ములుగు, ఆగస్టు 27: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తొలిసారి రాష్ట్రంలో అధికారిక పర్యాటన చేపట్టిన సంగతి తెలిసిందే. పర్యాటనలో భాగంగా ఈ రోజు ఆయన ములుగు జిల్లాకు వెళ్లారు. అయితే అక్కడ ఓ అనుకోని సంఘటన చోటు చేసుకుంది. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రే హౌండ్స్‌తో అధికారులు ముందస్తుగా భారీగా ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. అయితే భద్రత నేపథ్యంలో వెంకటాపూర్ మండలంలోని దట్టమైన అడవిలో విధుల్లో ఉన్న గ్రేహౌండ్ పోలీస్ కానిస్టేబుల్ గుండ్ల ప్రశాంత్ అనే వ్యక్తిని పాము కాటు వేసింది. దీంతో అతను తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తోటి సిబ్బంది హుటాహుటున కానిస్టేబుల్‌ను ములుగు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.మరోవైపు నేడు, రేపు.. వరుసగా రెండు రోజుల పాటు యాదాద్రి, వరంగల్, ములుగు జిల్లాల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనలో ఉన్నారు. పుణ్య క్షేత్రాలు, ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల సందర్శన అనంతరం లక్నవరం హోలాండ్స్‌లో బస చేస్తారు. గవర్నర్ తొలిసారి పర్యటనకు అధికార యంత్రాగం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆగస్టు 27వ తేదీన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో 25 మంది ప్రముఖ రచయితలు, కళాకారులు, జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలతో గవర్నర్ పరస్పరం చర్చల అనంతరం.. వెంకటాపురం(ఎం) మండలంలోని రామప్ప, గోవిందరావుపేట మండలంలోని లక్నవరంలో బసచేసి మరుసటి రోజు హనుమకొండకు చేరుకుంటారు


## నోటీసుల్లేవు.. కూల్చివేతలే.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన రంగనాథ్..



**నమస్తే హైదరాబాద్ :** హైడ్రా.. హైడ్రా.. హైడ్రా.. హైదరాబాద్‌లో ఏ మూలన విన్నా ఇదే పేరు హాట్ టాపిక్‌గా వినిపిస్తోంది. ముఖ్యంగా.. చెరువులు, కుంటలు, నాళాలు కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మించిన అక్రమార్కుల వెన్నులో వణుకు పడుతోంది. ఏ వైపు నుంచి ఏ అధికారి వస్తాడో.. ఏ సమయంలో ఏ బుల్డోజర్ వచ్చి కూల్చివేస్తుందోనని భయంతో హడలిపోతున్నారు. అంతలా సెన్షేషన్ క్రియేట్ చేసింది హైడ్రా. హైదరాబాద్‌లో ఆక్రమణలకు గురైన చెరువులను సంరక్షించడమే లక్ష్యంగా, ఆక్రమణలు తొలగించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన హైడ్రా..

2లో

## హమ్మయ్యా.. కవితకు బెయిల్





**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఇన్నాళ్లు నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి.. తిహాడ్ జైలులో ఉన్న కవిత బెయిల్‌పై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ విచారణ జరిగింది. కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిర్వహించింది. ఢిల్లీ లిక్కర్ కేసు విజయ్ నాయర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడటంతో కవిత బెయిల్ పిటిషన్ కేసు ఏమవుతుందోనన్న ఆందోళన బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొంది. ఎట్టకేలకు బెయిల్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## అందరికీ ఒకటే రూల్..



**నమస్తే హైదరాబాద్ :** హైడ్రా.. ఈ పేరు ఇప్పుడు ఒక్క హైదరాబాదే కాదు.. తెలంగాణ అంతటా మార్మోగుతోంది. చెరువుల రక్షణకు హైడ్రా చేస్తున్న చర్యలు చూసి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. హైదరాబాద్‌లో ఎక్కడ విన్నా.. ఇదే పేరు వినిపిస్తోంది. వచ్చి రాగానే.. హైడ్రా దూకుడు ఆ విధంగా ఉంది మరి. అక్రమం అని ఎక్కడ కనిపించినా.. వినిపించినా ఉక్కుపాదం మోపుతోంది. తన, పర బేదం లేకుండా దూకుడుగా వెళ్తోంది.సలకం చెరువులో నిర్మించిన ఓవైసీ విద్యాసంస్థలపై చర్యలుండవా అంటూ నాలుగైదు రోజులుగా బీజేపీ హైడ్రాను ప్రశ్నిస్తోంది. అయితే కూల్చమని, ఓవైసీ తప్పుచేయలేదని ఎక్కడా రంగనాథ్ చెప్పలేదు. కేవలం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమయం ఇస్తామని మాత్రమే చెప్పారు. ఆసక్తికర విషయం ఏంటంటే ఓవైసీ అయినా మల్లారెడ్డి అయినా ఒకటే రూల్ అంటూ ఇంకో పేరు కూడా జత చేశారు.

2లో

## వరంగల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు..

## హైకోర్టులో 200 మంది పిటిషన్లు..

**నమస్తే హైదరాబాద్ :** వరంగల్: అక్రమ నిర్మాణాల కూల్చివేత పనులు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. బడాబాబులు ఎక్కడపడితే అక్కడ.. చెరువులను కూడా పూడ్చేసి మరీ స్థలాలను ఆక్రమించి భారీ బిల్డింగ్‌లు లేపేశారు.

2లో

## చెల్లి కోసం..

## ఆటో ఎక్కిన అన్న కేటీఆర్..



**నమస్తే హైదరాబాద్ :** సుధీర్ఘ వాదనల అనంతరం సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేసింది. కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. కవిత కేసులో ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసింది. కాగా.. ఇవాళ రాత్రికి తీహార్ జైలు నుంచి కవిత విడుదల కానున్నారు.. అయితే.. బెయిల్ మంజూరు చేసిన వెంటనే.. తదుపరి పత్రాలు సమర్పించేందుకు కేటీఆర్ న్యాయవాదులతో కలిసి ఉరుకులు పరుగులు పెట్టారు. బెయిల్ ప్రక్రియను వీలైనంత పూర్తి చేసేందుకు కేటీఆర్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో చెల్లికోసం కేటీఆర్ ఆటో ఎక్కారు..కవితకు బెయిల్ రావడంతో సుప్రీం కోర్టు నుంచి తిహార్ జైలుకు బయల్దేరారు. భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో కేటీఆర్ కారు వదిలి ఆటో ఎక్కారు. బెయిల్ ప్రక్రియను సాయంత్రంలోగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.. అన్ని ఫార్మాలిటీస్ పూర్తయితే.. సాయంత్రం నాటికి కవిత విడుదల కానున్నారు.. కాగా.. ఇవాళ కేటీఆర్, కవిత, హరీష్ రావు ఢిల్లీలోనే ఉండి.. బుధవారం మీడియా సమావేశం నిర్వహించనున్నారు.. అనంతరం మధ్యాహ్నం హైదరాబాద్ కు రానున్నారు.

# నోటీసుల్లేవు.. కూల్చివేతలే.. ఫుల్ క్లారిటీ ఇచ్చిన రంగనాథ్..

విధి నిర్వహణలో అంచనాలకు మించి దూకుడు ప్రదర్శిస్తోంది. దీంతో అక్రమార్కులు బిక్కు బిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా హైడ్రా చర్యలపై, నిర్ణయాలపై ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రాపై వస్తున్న ఆరోపణలుకు క్లారిటీ ఇచ్చారు.ఓవైసీ అయినా.. మల్లారెడ్డి అయినా.. పల్లా రాజేశ్వర్ రెడ్డి అయినా.. ఎవరైనా హైడ్రాకు ఒక్కటేనని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. చెరువులు, నాళాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఏమాత్రం ఆలోచించకుండా వాటిని కూల్చివేస్తామని స్పష్టమైన ప్రకటన చేశారు. హైడ్రా ఎవ్వరికి నోటీసులు ఇవ్వదని.. డైరెక్ట్ కూల్చివేతలే చేస్తుందని తనదైన శైలిలో చెప్పుకొచ్చారు కమిషనర్ రంగనాథ్. హైడ్రా అనేది రాజకీయ చదరంగంలో పాము అవ్వదల్చుకోలేదన్నారు. తమకు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. అయితే, విద్యా సంస్థల విషయంలో కాస్త ఆలోచించాల్సిన పరిస్థితి ఉందన్నారు. విద్యా సంస్థలు బఫర్ జోన్‌లో, %ఖీూ% లో ఉంటే.. స్టూడెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటామన్నారు. %ఖీూ%, బఫర్‌లో కట్టిన విద్యా సంస్థలను వెంటనే కూల్చివేస్తే.. స్టూడెంట్స్ రోడ్డు మీద పడతారని.. విద్యా సంవత్సరం డిస్టబ్ అవుతుందన్నారు. అలాంటి వాటికీ కొంచెం టైమ్ ఇచ్చి కూల్చివేస్తామని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పేద వాళ్ళ జోలికి, చిన్న వాళ్ళ జోలికి వెళ్ళదని స్పష్టం చేశారు.

# అందరికీ ఒకటే రూల్..

హైడ్రా కూల్చివేతలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. పెద్దోళ్ల అక్రమ నిర్మాణాలు కూలిస్తే ఒకే కానీ.. పేద వారిపైనే మీ ప్రతాపమా అని ప్రభుత్వ తీరును విపక్షాలు తప్పుబడుతున్నాయి. అయితే ఎవరెంత ఒత్తిడి తెచ్చినా.. చెరువులను పరిరక్షించే విషయంలో తగ్గేదేలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తేల్చి చెప్పేశారు. అక్రమ నిర్మాణాలు చేపట్టినవాళ్లు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదని.. ఏ పార్టీకి సంబంధించిన వారు ఉన్నా వదిలేది లేదని రంగనాథ్ స్పష్టం చేశారు.ఇన్నాళ్లు హైడ్రా యాక్షన్ పై అటు , బీఆర్ఎస్ ఇటు బీజేపీ విమర్శలతో సాగిన రాజకీయాలు రెండు రోజులు నుంచి ఎంఐఎం వైపు మళ్లాయి. తాజాగా హైడ్రా భుజంపై తుపాకీ పెట్టి ఎంఐఎంను టార్గెట్ చేసింది బీజేపీ. హైడ్రా కూల్చివేతలు హైదరాబాద్ న్యూసిటీకే పరిమితమా అని ప్రశ్నిస్తోంది..? సీఎం రేవంత్ రెడ్డికి పాతబస్తీ చెరువుల కబ్జాలు తొలగించాలంటూ బీజేపీ నేతలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన అక్రమ కట్టడాల కూల్చివేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.చెరువులను, ప్రభుత్వ స్థలాలను అక్రమించి నిర్మాణం చేసినట్లు తేలితే, అదీ ఓవైసీ అయినా, మల్లారెడ్డి అయినా అందరికీ ఒకటే రూల్ అని రంగనాథ్ స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం విద్యా సంవత్సరం కొనసాగుతుందని, విద్యార్థులు రోడ్డున పడకూడదని మాత్రమే ఆలోచిస్తున్నామన్నారు. అకడమిక్ ఇయర్ మధ్యలో చర్యలు తీసుకుంటే విద్యార్థులు నష్టపోతారని రంగనాథ్ తెలిపారు. అక్రమ కట్టడాలు అయితే తొలగించేందుకు వాళ్లకు సమయం ఇస్తున్నామని, ఈలోపు వాళ్లకు వాళ్లుగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తీసుకుంటుందని రంగనాథ్ హెచ్చరించారు.ఇదిలావుంటే, అక్రమార్కులకు సింహస్వప్నంలా ఉన్న హైడ్రా..ఇకముందు ఎలాంటి టర్న్ తీసుకోనుంది. ఇప్పటిదాకా జరిగింది జస్ట్ ట్రైలర్ పార్టేనని ప్రభుత్వం చెబుతోంది. మరి ముమ్ముందు ఎలాంటి సినిమా హైడ్రా చూపించబోతోంది. స్వపక్షమైనా.. విపక్షమైనా తప్పు జరిగితే తప్పించడమే అంటున్న రేవంత్ సర్కార్.. నెక్స్ట్ టార్గెట్ ఎలా ఉండబోతోంది..? అన్నదీ తెలంగాణ వ్యాప్తంగా సెన్సేషనల్‌గా మారింది.

## వరంగల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు.. హైకోర్టులో 200 మంది పిటిషన్లు..

హైడ్రా ఎంట్రీతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అక్రమ నిర్మాణాల కూల్చివేతను కొందరు వ్యతిరేకిస్తుండగా మెజారిటీ ప్రజానీకం మాత్రం మద్దతుగా నిలుస్తోంది. పలు పార్టీలకు సైతం హైడ్రాకు మద్దతు తెలియజేస్తున్నాయి. హైదరాబాద్‌లో మధ్యాహ్నం 2 గంటలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను జీహెచ్‌ఎంసీకి చెందిన బీజేపీ కార్పొరేటర్లంతా కలవనున్నారు. హైడ్రాకు మద్దతు తెలపనున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీలోనూ హైడ్రాకు మద్దతు పెరుగుతోంది. పలువురు ఎమ్మెల్యేలు దీనిని జిల్లాకు విస్తరింప జేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ లేఖలు రాశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతపై తమ లేఖల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. రేవంత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.వరంగల్‌లోనూ అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేస్తున్నారు. హైకోర్టులో 200 మంది ఇప్పటికే కూల్చివేతలకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేశారు. వరంగల్ దేశాయిపేట్ ఎంహెచ్ నగర్ చిన్నవడ్డేపల్లి చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. అక్కడంతా పేదలు పట్టా భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు ఉన్నాయి కాబట్టి ఇల్లు కూల్చేస్తామని వరంగల్ మునిసిపల్ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. నోటీసులను సవాల్ చేస్తూ 200మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై జస్టిస్ వినోద్ కుమార్ విచారణ నిర్వహించారు. ఎలాంటి సర్వే చేయకుండా ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు ఉన్నాయని ఆరోపణలు చేస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. 30 నుంచి 60 చదరపు గజాల స్థలంలోనే పిటిషనర్ల గుడిసెలు ఉన్నాయని పిటిషన్ తరుపు న్యాయవాది వాదించారు. ప్రజలకు జారి చేసిన పట్టాలపై విచారణ జరపాలని.. అప్పటివరకు పిటిషనర్లను అక్కడి నుంచి వెళ్లగొట్టొద్దని ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. చెరువుల పరిరక్షణే ధ్యేయంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అక్రమ నిర్మాణాలను కూల్చేస్తామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ప్రకటించారు. హైదరాబాద్ తర్వాత అన్ని జిల్లాల్లోనూ చెరువులు పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని... హైడ్రాకు మంచి స్పందన వస్తోందని, ప్రజలంతా హర్షిస్తున్నారన్నారు. చెరువుల ఆక్రమణలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. హైదరాబాద్ ఒకప్పుడు లేక్ సిటీగా ఉండేదని, చెరువుల పరిరక్షకులు ఆక్రమణలపై ఆధారాలను సంబంధిత అధికారులకు అందజేయాలని పొన్నం సూచించారు.



## అధైర్య పడొద్దు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శివనగర్ లో ఇండ్లు అగ్ని ప్రమాదానిక గురికాగా ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఈరోజు వెళ్లి ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని బాధితులు ఎవరు ఆధైర్యపడవద్దని ఎల్లవేళలా కొండా దంపతులు అండగా ఉంటారని బాధితులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా మంత్రి కొండా సురేఖ నేను ప్రత్యేక చొరవ తీసుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు

## పోచారం ఇన్ఫోసిస్ ఐటీ సెజ్ ముందు హాస్టల్ యాజమానుల ఆందోళన




మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం పోచారం ఇన్ఫోసిస్ ఐటి సెజ్ ముందు హాస్టల్ యజమానుల , నిర్వాహకులు భారీ ర్యాలీతో ఆందోళన చేశారు. ఐటి పరిశ్రమను నమ్ముకుని ఆధారపడి జీవనం సాగిస్తున్న తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఐటి హాస్టల్ యజమానులు, నిర్వాహకులు రోడ్డుకెక్కారు . ఈ సందర్భంగా ఐటి కారిడార్ హాస్టల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాసం అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ వ్యాప్తంగా ఐటి కారిడార్ లలో నాలుగువేల అయిదు వందల హాస్టల్స్ ఉండగా ప్రత్యక్షంగా అరవై వేల కుటుంబాల మంది ఉపాధి పొందుతుండగా, పరోక్షంగా దాదాపు లక్ష మంది కి పైగా జీవనం సాగిస్తున్నారని అన్నారు . వివిధ ఐటి కంపెనీలు కరోనా సంక్షోభంలో ప్రవేశపెట్టిన వర్క్ ఫ్రం హెూం వ్యవస్థను ఇంకా అమలు చేస్తుండడంతో లక్షలాది మంది రోడ్డున పడ్డామని అన్నారు, వెంటనే వర్క్ ఫ్రం వ్యవస్థను తీసివేసి తమ లాంటి వారిని ఆదుకోవాలని అమర్ నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం హాస్టల్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విజ్ఞప్తులను స్వీకరిస్తున్న . మాజీ ఎమ్మెల్సీ .కొండ



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

## పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్నేనీ





నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి ఐనవోలు మండలం నందనం రైతు సేవా సహకార సంఘంలో ఈరోజు నిర్వహించిన పాలక వర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఈ సందర్భంగా బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎం నీ నాబార్డ్ %జ+వీ% సుశీల చింతల చైర్మన్ ప్రారంభించి మొదటిసారిగా నందనం సొసైటీ కి విచ్చేసిన నాబార్డ్ %జ+వీ% సుశీల చింతల పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలకడం జరిగింది..అనంతరం నిర్వహించిన సమావేశంలో సంఘ%శీ% యొక్క లావాదేవీలు లోన్ రికవరి,బంగారం రుణాలు డిపాజిట్లపై మరియు %ఖీూజూ% ఆధ్వర్యంలో నిర్మించిన ఫంక్షన్ హాల్ పనులపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ సీఈఓ వజీర్ సుల్తాన్, సొసైటి సీఈఓ సంపత్,పాలక వర్గం సభ్యులు బుచ్చిరెడ్డి,పద్మ,ఎలేంద్ర,రామచంద్రయ్య, ఎశాబ్, కుమార్,సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను తుంగతుర్తిలో ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకి వినతి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 27:తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రవికుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహశీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తుంగతుర్తి విద్య, వైద్యం, రవాణా ఇలా అన్ని రంగాల్లో వెనుకబడిందని, తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తూ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యేను, జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్,గడ్డం సోమేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్, పడమటి మధు, బొంకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను కాపాడటమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం -

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హయాంలో నాలాలూ, చెరువులు అక్రమణలో కూకట్ పల్లి నియోజకవర్గం రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉంది – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." ఈ రోజు గాంధీ భవన్ లో హైడ్రా పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ డిసాస్టర్ మేనేజ్మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ను ఏర్పాటు చేసారని, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు చెరువులను రక్షించడం, విపత్కర పరిస్థితుల్లో నగరానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూసుకునే ప్రధాన ఉద్దేశ్యంతోనే హైడ్రా పనిచేస్తుందని, 2014 నుండి 2023 వరకు హైదరాబాద్ ను బిఆర్ఎస్ నేతలు దోచుకున్నారని, నాలాలూ,చెరువులు ఆక్రమణలో కూకట్ పల్లి రాష్ట్రంలో నెంబర్ వన్ అని, హైదరాబాద్ నగర విధ్వంసాన్ని కాపాడండి అని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నయని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న చెరువులను కాపాడటమే రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఎవ్వరు చేయలేని పనులను రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అందరూ స్వాగతించాలని అన్నారు. రేవంత్ రెడ్డి మోసపూరిత వాగ్దానాలు చేయడని, రేవంత్ తీసుకున్న నిర్ణయాన్ని అన్ని పార్టీల నేతలు స్వాగతిస్తున్నారని చెప్పారు. హైడ్రా కు ప్రత్యేక యాప్ పెట్టి చెరువులను పరిరక్షించాలని సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి సత్యం శ్రీరంగం విజ్ఞప్తి చేసారు.

# అపరిచిత వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయవద్దు - ఎస్ఐ ఎం.ఐలయ్య



నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 27) నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన గండమల్ల శోభన్ బాబు గత రెండు రోజుల క్రితం బైక్ పై వెళ్తుండగా తన మొబైల్ ఫోన్ జారి కింద పడి పోయిందని వెతుకు నిమిత్తం మంగళవారం నాగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ నందు నమోదు చేసి, ట్రేస్ చేసి కనిపెట్టి మొబైల్ ని ఫిర్యాదుదారునికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఎమ్. ఐలయ్య మాట్లాడుతూ మండల ప్రజలు ఎవరైనా దొరికిన మొబైల్ ని గాని,తక్కువ ధరకు అమ్మే మొబైల్ లను కానీ,అపరిచిత వ్యక్తుల నుంచి కొనుగోలు చేయవద్దని తెలిపారు

# శేరిలింగంపల్లి వైద్యాధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ శేరిలింగంపల్లి జోన్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయపూర్ణిమ ,శేరిలింగంపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ నూతనంగా నియమింపబడిన సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సంధర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలియచేసి వారితో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఆరోగ్య శేరిలింగంపల్లిగా తీర్చిద్దిద్దాడానికి కృషి చేయాలని,ప్రతి ఒక్కరు బాగస్వామ్యం అయ్యేలా చూడలని , ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొండాపూర్ ఏరియా ఆసుపత్రి, పిహెచ్ సి లు, బస్తి దవాఖానలలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,వైద్యం అందుతున్న తీరుతెన్నులను పరిశీలించాలని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.సీజనల్ వ్యాధుల ప్రభావం , డెంగ్యూ ,మలేరియా ,టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని , ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత అవగహన కలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా దగ్గర నాలా ఆక్రమిస్తున్నారని కమిషనర్ కి వినతి పత్రం



ఘట్కేసర్ ఆగస్టు 27 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శ్రీనిధి మరియు మారుతి నగర్ కాలనీవాసులు, ఈద్గా వద్ద నాలను ఆక్రమిస్తున్నారని కాలనీవాసులు కమిషనర్ సాబీర్ అలీ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మారుతి నగర్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, శ్రీనిధి ప్రెసిడెంట్ జి సంజీవరెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, గాదె మాధవరెడ్డి, నరసింహారెడ్డి, మామిళ్ళ సత్యనారాయణ, సాయినోజీ అశోక్, మల్లేష్ యాదవ్, కే ప్రవీణ్ కుమార్, జి పెంటారెడ్డి, పి వెంకటేష్ యాదవ్, ఎం దయాకర్, వై శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, ఎల్ కృష్ణ, డి సుదర్శన్, ఏం అంజయ్య, ఆల్వా జైపాల్ రెడ్డి మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎ ఎల్ ఎం టి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బిఎల్ఓ లకు శిక్షణ



నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 27) నాగారం మండల కేంద్రంలో మంగళవారం ఎ ఎల్ ఎమ్ టి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బి ఎల్ ఒ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు నమోదు చేసుకొనుటకు ఫారమ్ 6 లో దరఖాస్తు చేసుకొనవలెనని, ఎవరైనా మరణించినట్లయితే వారిని తొలగించుటకు ఫారమ్ 7 నందు, సవరణలు లేదా ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరియొక పోలింగ్ స్టేషన్ కు బదలాయింపు చేసుకొనుటకు ఫారం 8 నందు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. అదేవిధంగా బిఎల్వోలు 18 సంవత్సరాలు నుండి ప్రతి ఒక్కరు కొత్తగా ఓటు నమోదు చేసుకొనే విధంగా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమములో తహశీల్దార్ బ్రహ్మయ్య,నాయబ్ తహశీల్దార్ షహరీన్ బేగం , ఎంపీఎస్ఒ సిహెచ్ రమేష్ , గిర్దవర్ కే.నాగరాజు , జూనియర్ అసిస్టెంటులు మహేశ్వరి, ఆసిఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గండమళ్ల కళమ్మకు పలువురు నాయకుల నివాళులు




నాగారం, నమస్తే హైదరాబాద్ (ఆగస్టు 27) నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గండమల్ల లక్ష్మయ్య సతీమణి గండమల్ల కళమ్మ సోమవారం అనారోగ్యం తో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు మంగళవారం మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనెపర్తి జ్ఞాన సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, యూత్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య సీనియర్ నాయకులు జాజుల వీరయ్య పానుగంటి నరసింహారెడ్డి, కమటం శ్రీనివాస్,ఈదుల రమేష్ చంద్ర పేరబోయిన నాగరాజు, ఉప్పలయ్య, కొలిపాక సాయికుమార్, వెంకన్న, శ్రీనివాస్, ఎల్లయ్య, మల్లేష్, లింగయ్య మహేందర్, మహేష్, తదితరులు ఉన్నారు

# కవితకు బెయిలు రావడం పట్ల బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 27:శాసన మండలి సభ్యురాలు భారత జాగృతి అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్కకు సుప్రీంకోర్టు బెయిలు మంజూరి పట్ల తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బానసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నాయి.. గత ఆరు నెలలుగా కవితక్కకు పట్టిన గ్రహణం నేటితో వీడిందని అన్నారు. కెసిఆర్, కెటిఆర్ కిషోర్ అన్న ల నాయకత్వం లో పార్టీ పునర్జీవం పోసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవికుమార్, గోపగాని వెంకన్న, బొజ్జ సాయికిరణ్,సోమేశ్ హరినాయక్, పులుసు ఉప్పలయ్య, వెంకటేష్ ,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పోరేటర్ కౌడే పోచయ్య జన్మదిన వేడుకలు...




మేడ్చల్ జిల్లా , మేడిపల్లి నమస్తే హైదరాబాద్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ కౌడే పోచయ్య జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ,టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్ ,మేడ్చల్ నియో జక వర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ,పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగ తుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొ రేటర్లు అమర్ సింగ్,బండారి రవీందర్,అలువాల దేవేందర్ గౌడ్,పిట్టల మల్లేష్,పప్పుల అంజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు అయిలేష్ యాదవ్, జోగు సోమయ్య, రవి యాదవ్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాం త్ తదితరులు పాల్గొని శుభా కాం క్షలు తెలియజేసారు.

# 10 లక్షల వ్యయంతో కమ్యూ నిటీ హాల్ నిర్మాణ పనుల శంకు స్థాపన...



మేడ్చల్ జిల్లా , మేడిపల్లి నమస్తే హైదరాబాద్ 10 లక్షల వ్యయంతో నిర్మించా లన్న అనఘాపురికాలని కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు తోట కూర వజ్రేష్ యాదవ్, మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్య క్షుడు, 17వ డివిజన్ కార్పొరేట ర్ పోగుల నర్సింహారెడ్డి, 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, అనఘాపురి కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, ఎన్ ఐ ఎన్ కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# ఒకటవ డివిజన్లో ఎస్సీ కమ్యూ నిటీ హాల్ పనుల శంకుస్థాపన...



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి నమస్తే హైదరాబాద్ బోడుప్పల్ మున్సిపల్ కార్పో రేషన్ పరిధిలోని 1వ డివిజన్ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియో జకవర్గం ఇంచార్జ్ తోటకురా వజ్రేష్ యాదవ్ , బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , డిప్యూటి మేయర్ , మరియు కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ , కోర్పోరెటర్లు ముఖ్య అతిధులు గా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. చెంగిచెర్ల ఓల్డ్ విలేజ్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొ న్నారు....

# నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి. చేస్తా

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



ఉప్పల్, నమస్తే హైదరాబాద్ :ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ సాయి సుమ ఎంక్లేవ్ లో 32 లక్షల నిధులతో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ ఏజిఎం సతీష్ , జిఎం రోహిత్ , కాలనీ వాసు లు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ ఎంపీ, డీకే అరుణను కలిసిన బోడుప్ప ల్ మేయర్ బృందం

మేడ్చల్ జిల్లా , మేడిపల్లి నమస్తే హైదరాబాద్ మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములకు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతూ మంగళవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు,జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు డీకే అరుణ ను కలసి బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపేం దుకు గాను జేపీసీ దృష్టికి తీసు కెళ్ళాలని కోరడం జరిగింది.పట్టా భూములను లే అవుట్ చేసి అనేక సంవత్సరాలుగా నివా సం ఉంటున్న ఇంటి స్థలాలు కూడా అర్ధంతరంగా వక్ఫ్ బోర్డు భుమి అంటూ క్రయవిక్రయాలు నిలిపిన విషయాన్ని అమే దృష్టి కి పోవడంతో పాటు, వక్ఫ్ స్థలం కాదనే రుజువుల ను అంద చేయాడం జరిగింది. ఏలాంటి ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్లు నిలిపివేసిన విష యం ఎంపీ దృష్టికి తీసుకు పోయారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,



కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, జేఏసీ నేతలు శ్రీధర్ రెడ్డి, ధనుంజయ్,కులకర్ణి, పవన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంశాన్ని పార్లమెంటరి జాయింట్ కమిటీ దృష్టికి తీసుకెళ్ళి సమస్యకు పరిష్కారం చూపాలని కోరాడం జరిగింది..

# బోడుప్పల్లో 1 కోటి 20 లక్షల ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనుల శంకుస్థాపన ..



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి నమస్తే హైదరాబాద్ మేడ్చల్ నియోజకవర్గం, బోడు ప్పల్ మున్సిపల్ కార్పొ రేషన్ లో, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు చొరవతో మేడ్చల్ నియోజకవర్గానికి 10 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో అందులో నుండి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరే షన్ కీ 1 కోటి 20లక్షల నిధులు మంజూరు చేశారు. 1,4,6,13,17,18,23 డివిజన్ల లో కమ్యూనిటీ హాల్లు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన టీపీసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మరియు మేయర్ అజయ్ కుమార్ యాదవ్ . ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ , స్థానిక కార్పొరేట ర్లు, పులగండ్ల హేమలత జంగా రెడ్డి, రాసాల వెంకటేష్ యాదవ్, దానగళ్ల అనిత యాదగిరి, బింగి జంగయ్య యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మ రెడ్డి,సుమన్ నాయక్, కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి,కుర్రే శివ శంకర్,మున్సిపల్ అధికారులు మరియు కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది .వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో, మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరవతో ప్రత్యేక నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతునందు కు చాలా సంతోషంగా ఉ ందని అయన అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిద్దితూ ప్రగతి రధంలోకీ దూసుకెళ్లాలని అయన పేర్కొన్నారు. అదేవిదంగా మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ద్యేయంగా ప్రతి కార్యక్రమాలు చెపడుతాం అని అన్నారు.ఒక్క బోడుప్పల్ కార్పొరేషన్ కాదు మేడ్చల్ నియోజకవర్గం లో అభివృద్ధికై తాను ఎల్లవేళలా అందుబాటు లో ఉంటానని అన్నారు.

# పంటల రక్షణకు వినూత్న ఆలోచన.

నమస్తే హైదరాబాద్ : భూమిలో విత్తనాలను వేసినప్పటి నుంచి పంట చేతికొచ్చేదాకా రైతులకు ప్రతిరోజు పోరాటమే. చేతికొచ్చిన పంటలను రక్షించుకునేందుకు అన్నదాతలు నానా కష్టాలు పడుతుంటారు. పంటను కాపాడుకునేందుకు వినూత్నంగా ఆలోచిస్తూ పంట చేనుల్లో బొమ్మలను, వివిధ పరికరాలను ఏర్పాటు చేసుకుంటూ, పక్షులు, జంతువులు అటువైపు రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాకు చెందిన ఓ పశువుల కాపరి వినూత్న ప్రయోగం చేసి సక్సెస్ అయ్యాడు. మేక పోతు "తోలు బొమ్మ''తో కోతుల నుంచి పంటలకు రక్షించుకుంటున్నాడు. కోటి విద్యలు కూటి కోసం%ా%.అంటుంటారు. కానీ ఒక వ్యక్తి కోతుల కోసం కోటి ఉపాయాలు అంటున్నాడు. అదేనండి కోతుల బెడద నుంచి పండిన పంటను కాపాడేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామం లో ఒక కాపలాదారుడు ఉపాయానికి స్థానికులు ఫిదా అయిపోయారు. తాము శ్రమించి పండించిన మొక్క జొన్న పంటను కోతులు గుంపు నాశనం చేస్తున్నాయని ఆ రైతు కొవ్వూరి రామకృష్ణ అనే అతడిని మొక్క తోటకు కాపరిగా పెట్టాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కోతుల నుంచి మొక్క పంటను కాపాడలేక పోయినా రామకృష్ణ కు ఒక అద్భుతమైన ఉపాయం వచ్చింది. వారం.. వారం.. మటన్ షాపు వెళ్ళే రామకృష్ణ తనకు వచ్చిన ఆలోచనకు అనుగుణంగా మటన్ షాపు యజమానితో మాట్లాడి ఒక మేకపోతు చర్మాన్ని కొనుగోలు చేసి తెచ్చుకున్నాడు. ఆ మేక పోతు చర్మాన్ని అచ్చం బ్రతికి ఉన్న జీవి లాగానే కాళ్ళు, తల భాగాలను సూది దారంతో కుట్టాడు. చర్మం లోపల వరి గడ్డి ఉంచి బతికున్న మేకపోతులా కర్రల సహాయం తో తయారు చేశాడు.ఆ తోలు బొమ్మ పోకపోతును ఒక తాడుతో కట్టి మొక్క పొలం వద్ద కాపలా కాస్తున్నాడు. రోడ్డుపై తాడుతో బొమ్మను లాగుతూ.. హడావిడి చేస్తుంటాడు. దీంతో కోతులు ఏదో వింత జంతువుగా భావించి తోట వైపు రావడమే మానేశాయని చెపుకొస్తున్నాడు కాపలాదారు రామకృష్ణ. తానే స్వయంగా మేక పోతు తోలుతో బొమ్మను తయారు చేశానని, ఈ బొమ్మను చూసి కోతులు రాకుండా వెళ్ళిపోతున్నాయన్నారు. అందుకు తోట యజమాని తనను అభినందించినట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. భలే ఉంది కదా ఐడియా..!



# ఆరు బయట కూర్చొన్న తల్లీకొడుకులపై గొడ్డలితో దాడి.

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మద్య మత్తులో సమీప బంధువులపై గొడ్డలితో దాడి తెగబడ్డాడు ఓ దుండగుడు. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అతని తల్లి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పాత కక్షల నేపథ్యంలో క్రూరంగా ఇద్దరు వ్యక్తులపై గొడ్డలితో దాడి చేశాడు. ఎరుపుల ముకేందర్(42), తన కుటుంబంతో సహా బాలానగర్ పరిధిలోని సంజీవయ్య కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఇంటి పక్కనే బంధువులు ఎరుపుల మధు తన కుటుంబంతో సహా నివసిస్తున్నాడు. ఈ ఇరు కుటుంబాలు, దాయాదులు అవ్వటం, వారి మధ్య తాతల నాటి నుండి వైరం కొనసాగుతోంది. తరచూ ముకేందర్, మధు కుటుంబాల మధ్య స్వల్ప వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం(ఆగస్ట్ 27) మధ్యాహ్నం ముకేందర్, తన తల్లి సావిత్రి కలిసి ఇంటి ఆరుబయట కూర్చొని ఉండగా, మధు గొడ్డలితో ముకేందర్‌పై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. అడ్డు వచ్చిన అతని తల్లి సావిత్రిపై సైతం దాడికి పాల్పడగా తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ముకేందర్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అతని తల్లి సావిత్రి పరిస్థితి తీవ్ర విషమంగా ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.కాగా, ఈ ఘటనకు పాతకక్షలే కారణమని పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నవీన్ కుమార్ తెలిపారు. కాగా మధు గంజాయి సేవించే అలవాటు ఉందని, గతంలో వాహనాల చోరీల కేసులో, పలువురిపై దాడికి పాల్పడి జైలుకు వెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..